ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.02.2026 సమయం: 14.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026–27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

2. 2025 నుంచి జీఎస్‌టీ సరళీకరణ, కార్మిక చట్టాల నోటిఫికేషన్ వంటి అంశాలతో కలిపి 350కు పైగా సంస్కరణలను అమలు చేసినట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

3. చిన్న మధ్యతరహా సంస్థలను ( ఎస్ఎంఈలు) తీర్చిదిద్దేందుకు రూ.10 వేల కోట్లతో ప్రత్యేక ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌ను ప్రవేశపెట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ చెప్పారు.

4. కేంద్ర బడ్జెట్ ప్రతీ రంగానికి పరిపుష్టి చేకూరుస్తుందని ప్రధానమంత్రి , కేంద్ర మంత్రులు ప్రశంసించారు.

**NIRMALA SITHARAMAN:**

2026–27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్ కి సమర్పించడం ఇది వరసగా తొమ్మిదవ సారి. ఈ బడ్జెట్‌ను 'యువ శక్తి' ఆధారిత బడ్జెట్‌గా పేర్కొన్న ఆర్థిక మంత్రి, పేదరిక నిర్మూలనలో గణనీయమైన పురోగతి సాధించడంతో పాటు దేశ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు.

ఈ ఏడాది బడ్జెట్ మూడు 'కర్తవ్యాల' నుంచి ప్రేరణ పొందిందని, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల సామర్థ్యాలను పెంపొందించడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం రంగానికి అవసరమైన వనరులు, సదుపాయాలు, అవకాశాలను అందించడం అని చెప్పారు. ఉపాధి కల్పన, ఉత్పాదకత పెంపు, వేగవంతమైన వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర ఆర్థిక సంస్కరణలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. 2025 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన అనంతరం జీఎస్టీ సరళీకరణ, కార్మిక చట్టాల నోటిఫికేషన్ వంటి అంశాలతో కలిపి 350కు పైగా సంస్కరణలను అమలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నియంత్రణల సడలింపు, అనుసరణ భారం తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోందని ఆమె చెప్పారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణం కొనసాగుతోందని, ప్రభుత్వ దృష్టిలోని కర్తవ్యాలను నెరవేర్చేందుకు అదే వేగాన్ని కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

రాబోయే ఐదేళ్లలో భారత్‌ను గ్లోబల్ బయోఫార్మా తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రూ.10 వేల కోట్లతో 'బయోఫార్మా శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అలాగే మూడు కొత్త జాతీయ ఔషధ విద్యా పరిశోధనా సంస్థలు (నైపర్‌లు) స్థాపించడం, ఇప్పటికే ఉన్న ఏడింటిని ఆధునీకరించడం ద్వారా బయోఫార్మా కేంద్ర బిందువుగా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ పథకానికి కేటాయింపును రూ.40 వేల కోట్లకు పెంచాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. గనులు, ప్రాసెసింగ్, పరిశోధన, తయారీని ప్రోత్సహించేందుకు మూడు ప్రత్యేక chemical పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్మిక శ్రమ ఆధారిత టెక్స్‌టైల్ రంగాన్ని బలోపేతం చేయడానికి ఖాదీ, హ్యాండ్‌లూమ్, హ్యాండిక్రాఫ్ట్స్‌ను ప్రోత్సహించే 'మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

భవిష్యత్తు అవసరాలు తీర్చే చిన్న మధ్యతరహా సంస్థలను (ఎస్ఎంఈలు) తీర్చిదిద్దేందుకు రూ.10 వేల కోట్లతో ప్రత్యేక ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ఆమె చెప్పారు. ఐదు

లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రజా మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

నగరాల మధ్య వృద్ధి అనుసంధానాలుగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు పార్లమెంట్ సభ్యుల కరతాళ ధ్వనులతో స్పందించారు. ముంబై–పుణే, పుణే–హైదరాబాద్, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు, ఢిల్లీ–వారణాసి, వారణాసి–సిలిగురి మధ్య ఈ కారిదార్లను అభివృద్ధి చేస్తారు.

**Bite**

దేశ ఆర్థిక రంగ బలాన్ని ప్రస్తావిస్తూ, 'వికసిత్ భారత్' లక్ష్యంతో బ్యాంకింగ్ రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు, ఆర్థిక స్థిరత్వం, సమగ్రత, వినియోగదారుల రక్షణను కాపాడేందుకు బ్యాంకింగ్ పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ ఏతర ఆర్థిక సంస్థల పరిమాణం సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలనలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యాన్ని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి, రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులు సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే సాంకేతికత లక్ష్యమని అన్నారు.

**Bite**

వికసిత్ భారత్‌కు ప్రధాన చోదకశక్తిగా సేవల పై దృష్టి సారించే చర్యలను సిఫారసు చేయడానికి ప్రభుత్వం 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రైజ్' స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. వైద్య, పర్యాటకానికి కేంద్రంగా భారత్‌ను ప్రోత్సహించేందుకు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో ఐదు ప్రాంతీయ మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేయడానికి రాష్ట్రాలకు మద్దతిచ్చే పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనుందని తెలిపారు.

**Bite**

ఆయుర్వేదానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును ప్రస్తావించిన ఆర్థిక మంత్రి, నాణ్యమైన ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులు ఔషధ మొక్కలు పండించే రైతులకు తోడ్పడటంతో పాటు పెరుగుతున్న అంతర్జాతీయ డిమాండ్‌ను తీర్చగలవని అన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వారసత్వ ప్రాధాన్యం కలిగిన అన్ని ప్రాంతాలను డిజిటల్ రూపంలో డాక్యుమెంట్ చేయడానికి నేషనల్ డెస్టినేషన్ డిజిటల్ నాలెడ్జ్ గ్రిడ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

దేశంలో క్రీడారంగ వృద్ధి క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు రాబోయే దశాబ్దంలో క్రీడారంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో ఖేలో ఇండియా మిషన్ను ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు.

2026–27 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటు జీడీపీలో 4.3 శాతంగా అంచనా వేసినట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుకు గడువును ప్రభుత్వం పొడిగించినట్లు ఆమె చెప్పారు. ఐటీఆర్–1 ఐటీఆర్–2 దాఖలు చేసే వ్యక్తులు జులై 31 వరకు రిటర్నులు సమర్పించవచ్చని, ఆడిట్ అవసరం లేని వ్యాపార కేసులు లేదా ట్రస్టులకు ఆగస్టు 31 వరకు గడువు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఆదాయపు పన్ను చట్టం–2025 ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుందని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలో వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, 2019లో కార్పొరేట్ రంగానికి తక్కువ పన్ను రేటుతో కూడిన సరళమైన పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి పన్నుల వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**UNION MINSTERS REX- BUDGET: PM- BUDGET EARLY**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కేంద్ర బడ్జెట్ 2026–27ను ప్రశంసిస్తూ, దీనిని చారిత్రాత్మకమైన బడ్జెట్‌గా అభివర్ణించారు. వీడియో సందేశంలో మోదీ మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా దేశ ప్రయాణానికి ఈ బడ్జెట్ పునాదిగా నిలుస్తుందని అన్నారు. పలువురు కేంద్ర మంత్రులు కూడా బడ్జెట్ పట్ల హర్షం ప్రకటించారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా కేంద్ర బడ్జెట్ 2026–27ను ప్రశంసిస్తూ, ప్రతి రంగం, ప్రతి వర్గం, ప్రతి పౌరుడిని సాధికారత వైపు నడిపించే స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఇది అందిస్తుందని అన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, ఈ బడ్జెట్ గ్రామాలు, పేదలు, వ్యవసాయం, రైతుల భవితవ్యాన్ని మార్చుతుందని అన్నారు. కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత భారత్ సాధనలో మౌలిక సదుపాయాలను ఈ బడ్జెట్ కేంద్రబిందువుగా నిలిపిందని అన్నారు.

BYTE ... MODI

**NSD**

**WPL CRICKET**:

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో ఈరోజు సాయంత్రం వడోదరలోని కోటాంబీ బీసీఏ స్టేడియంలో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు యూపీ వారియర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ ఫలితం తుది నెట్ రన్ రేట్ ఆధారంగా క్వాలిఫైయర్స్‌కు వెళ్లే జట్టు నిర్ధారణ జరుగుతుంది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచే జట్టు మంగళవారం జరిగే ఎలిమినేటర్‌లో గుజరాత్ జెయింట్స్‌ను ఎదుర్కొంటుంది. ఇదిలా ఉండగా, స్మృతి మందానా నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటికే ఫైనల్స్‌కు చేరుకుంది. ఎలిమినేటర్ విజేత గురువారం జరిగే టైటిల్ పోరులో ఆర్‌సీబీ మహిళల జట్టుతో తలపడనుంది.

NSD

**SANT::SUSHMA** **DP-1**
**01.02.2026**

**FUR. REV. NIRMALA-BUDGET SPEECH**